# కుక్కపిల్ల - రిక్షావాలా

పోలి వెంకట
నరసారెడ్డి

ఎండ తీవ్రంగా కాస్తోంది. రోడ్డుపై తారు మేఘాల్లా వ్యాపించింది. ఓ కుక్కపిల్ల తారుకు అంటుకుపోయి — మొసలి చేత చిక్కిన గజేంద్రుడిలా మొత్తుకుంటోంది. దాని గోడు ఆలకించే దేవుడే లేడు.

దాన్ని చూచి వస్తూ కొందరు తీద్దామని సంకల్పించి, తారవటికి బట్టలకు అంటుకుంటుందనే బిడియంతో కొందరు; అయ్యో పాపం! అనుకుంటూ కొందరు వారి వారి దారిన వాళ్ళు పోతున్నారు.

ఖాళీ రిక్షా తోలుకొని పోతున్న రంగడు కుక్కపిల్లని తారునుండి వదిలించి చెట్టునీడన చేర్చాడు. అప్పన్న టీ కొట్టులో ఓ అరకప్పు పాలు అప్పుగా తెచ్చి కుక్కపిల్ల నోట్లో పోశాడు. దాన్ని సైకిల్ షాపు సాయిబు ఖుద్దాదు సాక్కోవాలని ముచ్చటపడి షాపులోకి తీసుకపోయి కిరసనాయిల్ అంటించి తారంతా ఊడబెరుకుతున్నాడు. రంగడు ఒక ప్రాణిని బ్రతికించానని సంబర పడ్డాడు.

రంగడి కడుపులో పేగులు అవలిస్తున్నాయి. తలపాగా వదిలించుకొని ఒంటికి అంటుకుపోయిన చినిగిన బనీను ఊడబెరికి పేగలి పిడినట్లు పిండి చెమట వదిలించి రిక్షా హేండిల్ పై ఆరేశాడు. బీడీ ముక్క కోసం నిక్కరు జేబీలన్నీ తారాడితే కాల చిన్న ముక్క దొరికింది. అప్పన్న కొట్టు బిడీ ముక్క రగిలించుకుని దమ్ములాగాడు. ఈ రోజు ఉదయం మొదలు ఒంటిగంటదాకా ఊర్లో ఉన్న వీధులన్నీ తిరిగాడు. ఒక్క బేరం కూడా తగల్లేదు. "పొద్దున్నే ఏ శనిగట్టనోడి ముఖం చూశానో" అనుకొని ఆ ముఖం చూపించినోణ్ణి, తనని బాగా తిట్టుకున్నాడు!

దూరం నుంచి ఓ లావుపాటి పెద్దమనిషి కదులుతూ వస్తున్నాడు. ఆశగా చూశాడు రంగడు. ఒక్క రిక్షా కూడా లేదు ఇది తప్ప. ఇవాళ్టికి భాగ్యం అనుకున్నాడు.

"రిక్షాకావాలా బాబూ" అంటూ అ పెద్దమనిషి ఎదురుగా రిక్షా తీసుక పోయాడు.

"అం ఎంత తీసుకుంటావ్ ?"

"మెయిన్‌రోడ్డుకే కదుబాబూ"

"ఔను"

"ఒకటిన్నర్రూపాయివ్వండి."

"అదంతా కుదరదోయ్. సరిగ్గా చెప్పు. డాబుగా బెదిరించాడు.

"పోనీ ఒకటింబావలేనుకోబాబూ" ఆఖరి రేటు చెప్పేశాడు.

"అబ్బో! ఒకటింకాల్ రూపాయా!"

"ఔబాబు. ఇక్కడికి అరుమైళ్ళుంది అదీ ఒకే ఎక్కుడు, ఎదురుగాలి. మీరిచ్చే ఒకటింబావలుకు హోటల్లో ప్లేటు భోజనంకూడా రాదు బాబు ఇక ఇంట్లో భార్య, బిడ్డలు, రిక్షా బాడిక్కి ..." తల గోక్కున్నాడు.

సరే, సరే! ఒక్క రూపాయికి వస్తావా రావా! చెప్పు.

ఒక్క రూపాయికి మెయిన్‌రోడ్డు పోయేందుకు ఏ రిక్షావాడూ ఒప్పుకోడు. కానీ ,పొద్దున రిక్షా బయటికి లాగేప్పుడు "నూక లేవుమావో" అంది నిండు గర్భంతో ఉన్న పెళ్ళాం"

"నాయనోయ్ బజ్జీలు తేవాల" అన్నాడు మూడేళ్ళ కొడుకు.

"ఎక్కుబాబు" అన్నాడు రంగడు.

రిక్షా సాగిపోతోంది.

రిక్షావాడు తనకు లభించే ఒక్క రూపాయి ఆదాయానికి, ఆ పూట ఖర్చుకి బేరిజు వేసుకుంటున్నాడు. "ఒక్క రూపాయి! కుంతీ కుమారుల్లా నూరు నయాపైసలు! లెక్కకు దిక్కులేనన్ని అన్నీ కలిపి ఒక్కపూట బతేనికి గతిలేదు. ఏం కాలమో అన్నీ పిరమే. ఈ ఒక్క రూపాయలోనే – నూకలు, మిరపకాయలు, ఉప్పు, చింతపండు, యరగడ్డ, శెనగబేడలు... అన్నీ."

"వోయ్ రిక్షా ఇదో ఈ మలుపు తిప్పు... ఆం నిలువు ఇదే మా యిల్లు" అన్నాడు ఠీవిగా దిగుతూ.

రంగడు తన ఎదుటనున్న ఎత్తైన మేడనీ, ఖద్దరు బట్టలో ఉన్న నిండైన ఆకారాన్ని చూచాడు. గుండ్రని ముఖం, గండు బల్లికిలా గవదలు, మొండేనికి అంటుకు యిన తల కాయ, ఠీవిని కనబరచే బొచ్చు మీసాలు, తెల్లబడియున్న కనుబొమలు చూచాడు. ఇతడే రావచ్చు ఈ తూరి ఎలక్షన్లో ఓడిపోయిన సుబ్బరామయ్య అనుకున్నాడు. ఇంతకుముందు అతణ్ణి గురించి కొన్ని కట్టుకథలు విన్నాడు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ని కొట్టాడని అతడి ప్రతి పక్షీయుల గొంతులు కోయించాడని పైన మినిష్టర్ల అండ ఉంటంవల్ల ...

"ఇంద తీసుకో" జేబులోంచి అర్థ రూపాయిబిళ్ళ తీసి ఇవ్వబోయాడు.

అర్ధరూపాయే కనపడ్డంతో రంగడి కాలే కడుపు గర్జించింది.



"ఏంటి బాబూ, అర్ధరూపాయిస్తే ఏం చేసుకోమ ?"

"ఏమైనా చేసుకోవోయ్."

"అదికాదు బాబూ..."

"ఏదీ కాదు. ఇది కావాలా, కద్దా చెప్పు" విసుక్కుంటూ అన్నాడు.

"సరిగ్గా ఒక్క రూపాయి యిచ్చి వెళ్ళండి" రంగడి నోటి నుండి మాట కరుగ్గా వచ్చింది.

మాజీ ఎమ్. ఎల్. ఏ. సుబ్బరామయ్యగారి ఆగ్రహం కస్సుమంది. "లేకపోతే?" అన్నాడు కనుబొమలెగరేస్తూ.

"మాట తప్పినోళ్ళవుతారు."

"నోర్ముయ్! వెధవ రిక్షా ముండా కొడుక్కి ఇంత పొగరా! ...రే కొండా! ఈ జిడ్డి వెధవకి గెంటు ముందు" నిప్పులు గక్కుతూ లోపలికెళ్ళాడు.

కొండయ్య ప్రాణాలతే చుక్క బు

చూపించేందుకు సిద్ధంగా ఉన్నాడు రంగడు.

కొంత అనుభవం సంపాదించి సుబ్బరామయ్యగారి దగ్గర బంటుగా చేరాడు. కొండయ్య.

సాధనముగా 'వెళ్ళరా. నీకు తెలీదు!' అని సైగ చేశాడో ఏదో రహస్యాన్ని ... వ్యక్తం చేస్తున్నట్లు.

'ఎందుకు వెళతానయ్యా, నా రూపాయి నాకు ఇచ్చెయ్. ఇప్పుడే వెళతా' అన్నాడు రంగడు మొండిగా.

'రేయ్ తెలివిలేని గాడిదా! ఈ ఊరికి నువ్వు కొత్తగున్నట్టున్నావు. ఈ సుబ్బరామయ్యగారి పేరు ఎప్పుడూ విన్నట్టులేదు. నా మాట విని మర్యాదగా వెళ్ళు.' ఈ మారి ... నీతి ... చెప్పాడు.

'ఈ తెలివిలేని గాడిదే తినే ఇట్టాంటోళ్ళు కొండపోతులు...' ఈ రోజు ఎందుకీ మామూలుకంటే కొన్ని పైసలు ఎక్కువగా ఉంచుకోవం. తన అలిసిన వైపు, ఇంట్లో నిండు మనిషి తిండికి ఎట్లా తిప్పలు పడుతుందోనని మరో వైపు, ఈ పెద్దమనిషి చేసే అన్యాయం ఇంకో వైపు పిలువగా దహించి వేస్తున్నాయి.

రంగడన్న మాటలకు వాలు కుర్చీన్న సుబ్బరామయ్యకి మాటల్లో గుచ్చుకున్నాయి. తన మాటకి తిరుగులేని ఈ ఊళ్ళో పై నుంచి కిందిదాకా తనకు ఎదిరి చేవాడు ఒక్కడూ లేడు. కానీ యీ చిన్న రిక్షావాలా తనకు ఎదురు తిరగడమూ. వాడికి తగిన పని చేయాలనుకొని 'కొండయ్యా! ఇలా రా' అని పిలిచి ఏదో చెవిలో ఏటి చెప్పాడు.

కొండయ్య మళ్ళీ మామూలుగా రిక్షావాడి దగ్గరకెళ్ళాడు.


'ఇదిగో రాధా, ప్లైస్ టేషన్కి ఫోన్ చేసి పోలీసుల్ని పిలిపించు.' అన్నాడు సంతృప్తితో సుబ్బరామయ్యగారు.

ఇంతవరకూ రిక్షావాడి గోలంతటినీ చూస్తుండిపోయింది రాధ. మొదట వాడి మొఖాన రూపాయి పారేసి పీడ వదిలించుకోవాలనుకుంది. కానీ వాడి గర్వపోతు మాటలు చూశాక తగిన శాస్తి చేసి తీరాలని పోలీస్ స్టేషన్కి ఫోన్ చేసింది.

పోలీసుల పిలవమనడం, ఫోను గణగణలాడడం విని రంగడికి గుండె జారింది. ఒక్క రూపాయకోసం వదులుకుని ఒక్కరోజు పనిని పాయవరచుకొని రిక్షాని ఇంటి ముందినుంచి బయటికి నడిపించబోయాడు.

'ఒరేయ్ దొంగ వెధవా, ఆపు ఏ రిక్షా ఎక్కడికి నీ వెళ్ళేది' సుబ్బరామయ్య కంఠం కంచు గంటలా మోగింది.

'ఎవరయ్యా దొంగలు? మా బోటి పేదోళ్ళ కడుపులుగొట్టి మిద్దెలు, మేడలు కట్టించుకున్న మీలాంటి




దొంగలు. అందరికీ జరిగే అన్యాయానికీ, దాలే ఆకలికీ, భార్యపై ఉన్న తన మమకారానికీ, వాహనముంచి దొరికిన ఒక్క గంటకో ఒక్క రూపాయ కోసం, ఒక్క గంటంతా ఒరినూ రిక్షా తొక్కి తొక్కి అలసిపోయిన అతడిలో నిజాయితీతో కూడిన ఆక్రోశం బుసలుకొట్టింది. పోలీసులు తనవద్దనుంచి నిలువునా నిలేయ్యాడు. దట్టూ పోగాక జనం పక్కకు దొర్దు కుంది. బహుశా పోలీసులు శోధిస్తున్నారు

సీకో రిస్ట్‌వాచ్! రంగడి గుండె జారినంత పనయింది.

'ఇదెక్కడిది నీకు?' పోలీసులు గద్దించారు.

'నాకు తెలీదు' కంపించే స్వరంతో అన్నాడు.

'ఏం తెలీకుండా ఇక్కడికెట్లా వచ్చింది? పద స్టేషన్‌కు దొంగ నాకొడకా'

చేసిన పాపానికి అనుభవించాలి— చేయని నేరానికి శిక్ష. ఎంత విచిత్రమయింది ప్రపంచం. రంగడి నోట్లో తడి ఆరిపోయింది.

'మూళ్లేవు మామో' అంటోంది భార్య.

'నాయనోయ్ బట్టలు తేవాలి' అంటున్నారు కొడుకు.

చేతులకు బేడీలు పడ్డాయి.

కళ్లు వర్షిస్తున్నాయి

పోలీసు వెంట బందీగా నడుస్తున్నాడు. ఇళ్ళలోనుంచి పిల్లా, పెద్దా వింతగా, వినోదంగా, హాస్యంగా చూస్తున్నారు.

కుక్కపిల్లని పిల్లవాళ్ళు, తోకకు తాడు కట్టి ఈడ్చుకుపోతున్నారు.

అది తాడులోపడ్డ ఆ కుక్కపిల్లే చచ్చిపోయింది.

తను?